# చక్డాల్వీ - బటాల్వీ చర్చపై సమీక్ష

రచన

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

మసీహె మౌఊద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం

అనువాదము

హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్

ప్రచురణ

నజారత్ నష్రో ఇషాఅత్

సదర్ అన్జుమన్ అహ్మదియ్య ఖాదియాన్

ریویو برمباحثہ چکڑالوی وبٹالوی

# REVIEW BAR MUBAHISA CHAKDALWI WA BATALWI

URDU BY
HAZRAT MASIH MOUD ALAIHISSALAM

TELUGU
CHAKDALWI - BATALWI CHARCHA PAI SAMEEKSHA

Telugu Translation By
Hafiz Syed Rasool Niyaz

Ist Edition : 2021
Copies : 500
Printed at : Fazl-e-Umar Printing Press Qadian
Published by: Nazarat Nashr-o-Isha'at,
Sadr Anjuman Ahmadiyya Qadian,
Dist: Gurdaspur, Punjab, India,143516

ఇతర వివరాలకు సంప్రదించగలరు
www.alislam.org
www.ahmadiyyamuslimjamaat.in
Toll Free No: 1800-103-2131

# తొలి పలుకులు

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ చిన్న పుస్తకముతో ఎంతో విలువైన మార్గదర్శకాలు చేశారు. ముస్లిముల లోని వర్గములు పరస్పరం వాదించుకొని ఇస్లాం బోధనలకు విరుద్ధమైన విషయములను వెల్లడించినందున వారు (అ) స్పందించారు. తద్వారా పవిత్ర ఖుర్ఆన్ గొప్పతనము, హదీసు నిజమైన స్థాయిని మనము తెలుసుకోగలిగినాము. ఇందులో తమ జమాఅత్ కొరకు కూడ గొప్ప ఉపదేశము చేశారు.

హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆమోదము తో ఈ పుస్తకమును తెలుగు భాషలో ప్రచురిస్తున్నాము. గౌ॥ హాఫిజ్ సయ్యద్ రసూల్ నియాజ్ ఇంచార్జి తెలుగు డెస్క్ దీనిని తెలుగులో అనువదించగా గౌ॥ ముహమ్మద్ లతీఫ్ షరీఫ్ కొండూరు రివ్యూ కమిటి అధ్యక్షులు, గౌ॥ షబ్బీర్ అహ్మద్ యాకూబ్ ముబల్లిఘ్ గారలు పరిశీలించి, ప్రూఫ్ రీడింగ్ చేశారు. ఈ పుస్తక ప్రచురణలో సహకరించిన వారందరికి అల్లాహ్ తఆలా చక్కటి ప్రతిఫలము నొసంగుగాక! ఈ పుస్తకము పాఠక మహాశయులందరికి ఆధ్యాత్మికంగా ప్రయోజనము కలిగించుగాక!

*హాఫిజ్ మఖ్దూమ్ షరీఫ్*
*నాజిర్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్*

# హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం

## (రచయిత పరిచయం)

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మాహూద్ అలైహిస్సలాం 1835 ఫిబ్రవరి 13వ తేదీన భారత దేశములోని ఒక చిన్న పట్టణము ఖాదియాన్‌లో జన్మించారు. బాల్యము నుండే వారు దైవారాధన, దుఆలు (ప్రార్థనలు), పవిత్ర ఖుర్ఆన్‌తో పాటు ఇతర గ్రంథముల పఠనములో నిమగ్నమై వుండేవారు. అప్పుడు నలు వైపుల నుండి ఇస్లాంపై దాడులు జరుగుతున్నందున దాని దయనీయ స్థితిని చూసి తీవ్ర కలతకు గురయ్యేవారు. ఇస్లాం రక్షణతో పాటు దాని బోధనలను స్వచ్ఛమైన రీతిలో ప్రపంచములో వ్యాపింపజేయుటకు వారు (అ) సుమారు 90 కంటే అధిక పుస్తకములను రచించారు. వేల సంఖ్యలో ఉత్తరములు వ్రాశారు. అనేక ధార్మిక సంభాషణలు, చర్చలు జరిపారు. మానవులకు సృష్టికర్తతో సంబంధమేర్పరచ గల ధర్మము ఇస్లామ్ మాత్రమే అని, ఇస్లాంను అనుసరించి మానవుడు ప్రవర్తనల పరంగా, ఆధ్యాత్మికంగా ఉన్నత స్థాయికి చేరవచ్చునని వారు తెలిపారు.

చిన్నతనము నుండే వారు సత్య, దివ్య స్వప్నములతో పాటు దైవ సంభాషణలతో సత్కరించబడిరి. 1889 మార్చి 23వ తేదీన

అల్లాహ్ తఆలా అభీష్టము మేరకు బైఅత్ ప్రతిజ్ఞ పరంపరను ప్రారంభించి ఒక పవిత్ర సంస్థకు పునాది వేశారు. దైవ సంభాషణల లో క్రమంగా ప్రగతి సంభవించెను. కావున ప్రపంచమంతటా వివిధ నామములతో గుర్తింపు పొందిన ప్రపంచ సంస్కర్త వాగ్దత్త తానేనని అల్లాహ్ తఆలా ఆదేశముతో ప్రకటించుకొనిరి. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము అవతరించవలసిన మసీహ్, మహ్దీ తానేనని కూడ వారు ప్రకటించారు. ఇప్పుడు అహ్మదియ్య సంస్థ ప్రపంచ పటములోని 216 కంటే అధిక దేశములలో స్థిరంగా ఏర్పడినది.

1908 మే 26వ తేదీన వారు పరమపదించిన తర్వాత పవిత్ర ఖుర్ఆన్, ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణీల ప్రకారము వారి (అ) అవతరణ లక్ష్యమును పూర్తి చేయుటకు ఖిలాఫత్ (ఉత్తరాధికాధిత్వ) వ్యవస్థ ప్రారంభమయ్యెను. ప్రస్తుతం వారి (అ) ఐదవ ఖలీఫాగా, అహ్మదియ్య జమాఅత్ (సంస్థ) వర్తమాన ఇమామ్ (అంతర్జాతీయ అధినేత)గా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ప్రస్తుతం లండన్ కేంద్రముగా విధులు నిర్వహిస్తున్నారు.

☼☼☼

# పుస్తక పరిచయం

(హజ్రత్ మౌలానా జలాలుద్దీన్ షంస్)

## మౌల్వీ అబూ సయీద్ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారి మరియు మౌల్వీ అబ్దుల్లాహ్ చక్డాల్వీ గారి మధ్య జరిగిన చర్చపై మసీహ మౌఊద్ దైవ నిర్ణేత గారి సమీక్ష

1902 నవంబర్ లో బటాల్వీ – చక్డాల్వీ మధ్య ఒక చర్చ జరిగినది. (ముబాహిస అనగా చర్చ పూర్తి వివరముల కొరకు ఇషాఅతుస్సున్నహ్ పత్రిక సంపుటి 19 సంచిక 5 పుట 141–231 లను దర్శించగలరు.) మౌల్వీ అబ్దుల్లాహ్ గారు చక్డాలహ్ జిల్లా మియానవాలీ నివాసులు. తమను తాము అహ్లె ఖుర్ఆన్ అనే వారు. హదీసును పూర్తిగా నిరాకరిస్తారు. వారికి పోటీగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారు హదీసును ఖుర్ఆన్ కొరకు న్యాయమూర్తిగా నిర్ణయించేవారు. ఇలా చక్డాల్వీ గారు హదీసుల గురించి కనిష్టానికి పాల్పడగా మౌల్వీ బటాల్వీ గారు గరిష్టానికి పాల్పడ్డారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వారి చర్చ గురించి తమ తీర్పును వెలెడిస్తు ఈ పుస్తకములో ఇట్లు వ్రాశారు.

"ఇస్లామీయ సన్మార్గములపై స్థిరంగా వుండుటకు మూడు విషయములు వున్నవి.

(1) పవిత్ర ఖుర్ఆన్: ఇది అల్లాహ్ తఆలా గ్రంధము.....

(2) సున్నత్: ....అనగా కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లం కర్మలని

మేము భావిస్తాము. ఆది మొదటి నుండి కొనసాగుతుంది. ఆరంభము నుండి పవిత్ర ఖుర్‌ఆన్‌తో పాటే మొదలైనది.

(3) సన్మార్గమునకు మూడవ మార్గము హదీసు. మా దృష్టిలో హదీసులు అనగా కథనముల రూపంలో వివిధ కథకుల ద్వారా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనంతరం వంద, నూట యాభై సంవత్సరములు గడిచినప్పుడు సమకూర్చబడినవి....

కావున సరియైన విశ్వాసమేమనగా అహ్లె హదీసుల వలె హదీసులకు పవిత్ర ఖుర్‌ఆన్‌పై ప్రాధాన్యతనివ్వకూడదు......... మౌల్వీ అబ్దుల్లాహ్ చక్డాల్వీ మాదిరిగా హదీసులను కేవలం అనవసరమైనవి, అసత్యమైనవని కూడ భావించరాదు. ఖుర్‌ఆన్, సున్నత్‌ను హదీసుల కొరకు కొలమానముగా భావించవలెను. పవిత్ర ఖుర్‌ఆన్, సున్నత్‌కు వ్యతిరేకము కాని హదీసును తలవంచి స్వీకరింవలెను. ఇదే సత్పథము."

(చక్డాల్వీ – బటాల్వీ చర్చపై సమీక్ష పుట:6–10)

ఫిఖహ్ అహ్మదియ్య గురించి ప్రాథమిక సూత్రములు:

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ఏదేని హదీసు పవిత్ర ఖుర్‌ఆన్, సున్నత్‌కు విరుద్ధముగా, వ్యతిరేకంగా లేనిచో అది ఎంతటి తక్కువ స్థాయి హదీసు అయినను దానిని ఆచరించట, మానవుడు సిద్ధము చేసిన ఫిఖహ్ (తీర్పుల) పై దానికి ప్రాధాన్యత ఇచ్చుట మన జమాఅత్ కర్తవ్యము కావలెను. హదీసులో ఏదేని సమస్యకు పరిష్కారము లభించనిచో, ఇంకా సున్నత్, పవిత్ర ఖుర్‌ఆన్‌లో సైతం లభించనిచో హన్ఫీ ఫిఖహ్‌ను ఆచరించవలెను. ఎందుకనగా ఆ వర్గము అధికంగా దైవ అభీష్టము ప్రకారము గలదు. ప్రస్తుత మార్పుల వలన హన్ఫీ ఫిఖహ్ ఏదేని

సరియైన తీర్పు ఇవ్వలేని పరిస్థితిలో ఈ సంస్థ విద్యావంతులు తమకు అల్లాహ్ తఆలా ప్రసాదించిన తెలివితేటలను ఉపయోగించి ముందడుగు వేయవలెను. కాని మౌల్వీ అబ్దుల్లాహ్ చక్డాల్వీ మాదిరిగా అనవసరంగా హదీసులను తిరస్కరించకూడదని జాగ్రత్త పడవలెను. పవిత్ర ఖుర్‌ఆన్, సున్నత్‌కు విరుద్ధముగా ఏదేని హదీసును పొందినచో ఆ హదీసును నిశ్చయముగా విడిచి పెట్టండి.... ఇలాగే వారు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ వర్గము వలె హదీసు గురించి గరిష్టానికి పాల్పడకుండా, అబ్దుల్లాహ్ మాదిరిగా కనిష్టానికి కూడ పాల్పడక ఈ విషయములో సమోన్నత మార్గమును తమ కొరకు నిర్ణయించుకోవలెను."

(చక్డాల్వీ – బటాల్వీ చర్చపై సమీక్ష పుట: 11,12)

✡✡✡

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ
نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ

# మౌల్వీ అబూ సయీద్ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారి మరియు మౌల్వీ అబ్దుల్లాహ్ చక్డాల్వీ గారి మధ్య జరిగిన చర్చపై మసీహ్ మౌఊద్ దైవ నిర్ణేత గారి సమీక్ష మరియు సంస్థకు ఒక ఉపదేశము

పైన తెలిపిన శీర్షికతో జరిగిన చర్చకు ఈ క్రింది విషయము కారణమయ్యేనని ఇరు పక్షాల వ్యాసముల ద్వారా తెలిసినది. మౌల్వీ అబ్దుల్లాహ్ గారు పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీసులను కేవలం వృథా అని భావించేవారు. ప్రస్తావించుట కూడ మర్యాదకు విరుద్ధమైన రీతిలో వాటి గురించి మాట్లాడుతారు. వారికి పోటీగా మౌల్వీ ముహమ్మద్ హుసేన్ గారు హదీసులను ఇలాగే వృథా, పనికిమాలిన, నమ్మదగ్గవి కానిచో ప్రార్థనల, ధార్మిక సమస్యలు అసత్యమైపోవునని వాదించిరి. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్ ఆదేశముల వివరములు హదీస్ ద్వారానే లభిస్తాయి. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే సరిపోవునని భావించినచో ఫజ్ర్ నమాజ్‌లో రెండు రకాతులు ఫర్జ్ అని మగ్రిబ్ నమాజులో

మూడు రకాతులు ఫర్జ్ అని మిగతా మూడు నమాజులలో నాలుగు నాలుగు రకాతులు ఫర్జ్ అని పవిత్ర ఖుర్ఆన్ ద్వారా ఎలాంటి నిదర్శనము చూపగలరు! ఈ విమర్శలో ఒక పొరపాటు ఉన్నను ఇది చాలా గొప్ప రీతిలో చేయబడినది. అందుకే ఈ విమర్శకు మౌల్వీ అబ్దుల్లాహ్ గారు సంతృప్తికరమైన సమాధానము ఇవ్వలేదు. వ్రాయటకు అర్హత లేని పనికిమాలిన విషయములను మాత్రమే వ్రాశారు. ఈ విమర్శ ఫలితముగా ఇస్లాంలోని వర్గములన్నిటిలో నామరూపాల్లేని ఒక నూతన నమాజ్‌ను మౌల్వీ అబ్దుల్లాహ్ గారు ప్రవేశ పెట్టవలసి వచ్చినది. అత్తహియ్యాతు, దురూద్, ఆచరణ ప్రకారము నమాజ్‌లో చదువబడే ఇతర దుఆలన్నిటిని వారు రద్దు చేసి, వాటికి బదులుగా పవిత్ర ఖుర్ఆన్ దుఆలను మాత్రమే చేర్చిరి. ఇలాగే నమాజ్‌లో ఇంకా చాలా మార్పులు చేర్పులు చేశారు. వాటిని ఇచట ప్రస్తావించాల్సిన అవసరం లేదు. బహుశాః హజ్, జకాత్ మొదలగు విషయములలో కూడ మార్పులు చేసి వుండవచ్చును. మౌల్వీ అబ్దుల్లాహ్ గారు భావించినట్లే హదీసులు ఇలాగే ఖండించదగ్గవి, అనవసరమైనవా! అల్లాహ్ క్షమించుగాక! కానే కాదు.

వాస్తవ విషయమేమనగా ఈ ఇద్దరు వ్యక్తులలో ఒకరు కనిష్ట మార్గమును అవలంభించగా మరొకరు గరిష్ట మార్గమును అనుసరించారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో నేరుగా రుజువైన హదీసులు ఖండించదగ్గవి, అనవసరమైనవి కావనుటలో మొదటి వ్యక్తి మౌల్వీ ముహమ్మద్ హుసేన్ గారు సత్యము పైనే ఉన్నారు. కాని వారు స్థాయి అంతస్తుల రక్షణ చట్టమును ఎంతగా నిర్వీర్యం చేసి హదీసుల స్థాయిని పెంచుతున్నా రనగా దాని వలన పవిత్ర ఖుర్ఆన్ అనివార్య స్థితిలో అవహేళనకు

గురగుతున్నది. అది తిరస్కరణకు గురగుతుంది. అల్లాహ్ గ్రంథమును వ్యతిరేకించట, వీపు వెనుకకు నెట్టుటను వారు పట్టించుకోవడం లేదు. అల్లాహ్ గ్రంథములో వివరంగా వున్నటు వంటి విషయములపై హదీస్ విషయమునకు అధిక ప్రాధాన్యత నిస్తారు. ప్రతి ఒక్క విషయములో అల్లాహ్ గ్రంథము కంటే హదీస్‌కు గొప్ప స్థానమిస్తారు. ఇది పూర్తిగా పొరపాటు, న్యాయ వ్యవస్థను దాటిపోవుటగును. గొప్ప స్థాయి గల అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నెడివెను. فَبِاَیِّ حَدِیۡثٍۭ بَعۡدَ اللّٰہِ وَ اٰیٰتِہٖ یُؤۡمِنُوۡنَ అనగా అల్లాహ్‌ను అతని సంకేతముల ను నిరాకరించిన తరువాత మీరు ఏ హదీసు విషయమును విశ్వసింతురో తెలుపండి. (అల్ జాసియహ్–44:7) ఇచట హదీస్ అను సాధారణ పదమును ఉపయోగించి ఖుర్ఆన్‌కు విరుద్ధమైన, వ్యతిరేకమైన హదీసు భావము ఖుర్ఆన్ అణుగుణంగా లేనిచో దానిని ఖండించమని స్పష్టముగా తెలుపబడెను. ఈ హదీస్ అను పదములో ఒక భవిష్యవాణి సైతం గలదు. అది చాలా స్పష్టముగా ఈ సూక్తి ద్వారా తెలుస్తుంది. ఒకప్పుడు ఈ సమాజములో కొంత మంది పవిత్ర ఖుర్ఆన్‌ను విడిచిపెట్టి పవిత్ర ఖుర్ఆన్ ఆదేశములకు విరుద్ధమైన, వ్యతిరేకమైన విషయమును పాటిస్తారని పైన తెలుపబడిన సూక్తిలో సంజ్ఞ గలదు. సారాంశమేమనగా అహ్లె హదీస్ అను ఈ వర్గము ఈ విషయములో అల్ప మార్గములో నడుస్తుంది. ఎందుకనగా వారు పవిత్ర ఖుర్ఆన్ సాక్ష్యముపై హదీస్ విషయమునకు అధిక ప్రాధాన్యతనిస్తారు. వారు న్యాయము, దైవభీతితో వ్యవహరించినచో ఇటువంటి హదీసుల అర్థము పవిత్ర ఖుర్ఆన్ భావమునకు అనుగుణంగా చేయవచ్చును. కాని ఈ విషయములో అనగా అల్లాహ్ స్పష్టమైన, నమ్మకమైన శాసనమును

విడిచిపెట్టుటకు, వదిలిపెట్టుటకు వారు రాజీ పడ్డారు. కాని అల్లాహ్ గ్రంధమునకు వ్యతిరేకమైన హదీసులను విడిచిపెట్టుటకు లేదా అల్లాహ్ గ్రంధమునకు అణుగుణంగా భావించుటకు వారు రాజీ పడలేదు. ఇటువంటి కనిష్ట మార్గమును మౌల్వీ ముహమ్మద్ హుసేన్ అవలంభించాడు.

వారి విరోధి మౌల్వీ అబ్దుల్లాహ్ గారు గరిష్ట మార్గమును అవలంభించారు. వారు హదీసులను పూర్తిగా నిరాకరించారు. హదీసులను నిరాకరించుట వాస్తవానికి ఒక రకంగా పవిత్ర ఖుర్ఆన్‌ను నిరాకరించుట అగును. ఎందుకనగా అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు నుడివెను.

قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِىْ يُحْبِبْكُمُ اللّٰهُ

అనగా మీకు అల్లాహ్ పట్ల ప్రేమ వున్నచో నన్ను అనుసరింపుము. అప్పుడు అల్లాహ్ మిమ్ములను ప్రేమించును. (ఆలె ఇమ్రాన్-3:32) అల్లాహ్ తఆలా ప్రేమ హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరణతో ముడిపడి వున్నప్పుడు వారి అనుసరణకు ఆధారమైన వారి ఆచరణాత్మక ఆదర్శములను తెలుసుకొనుటకు హదీస్ కూడ ఒక మార్గమగును. కనుక హదీస్‌ను వీడిన వ్యక్తి అనుసరణ పద్ధతిని కూడ వీడును. హదీసులన్ని అనుమానము, సందేహముల నిధి మాత్రమే అను మౌల్వీ అబ్దుల్లాహ్ గారి వాఖ్యము వాస్తవానికి అవగాహనరాహిత్యము వల్లనే ఏర్పడిన ఆలోచన. ఈ ఆలోచనకు మూలము హదీస్ నిపుణుల ఒక తప్పుడు, అసంపూర్ణ వివరణయే. దాని వలన చాలా మంది మోసపోయారు. ఎందుకనగా మన చేతులలో ఒకటి అల్లాహ్ గ్రంథముండగా రెండవది హదీసు గలదు. అల్లాహ్ గ్రంధము గురించి హదీస్ న్యాయమూర్తిగా వున్నది. అనగా హదీసులు న్యాయమూర్తిగా లేదా

జడ్జిగా కుర్చీలో కూర్చొనివుండగా వాటి సమక్షములో ఖుర్ఆన్ ఒక దరఖాస్తుదారునిగా నిలబడి వున్నది. ఫలితముగా హదీస్ ఆదేశమునకు ఖుర్ఆన్ లోబడి వున్నదని వారు వివరిస్తారు. ఇటువంటి ప్రసంగముతో ప్రతి ఒక్కరు మోసపోయే అవకాశము ఎంతైనా వున్నది. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనంతరం వంద, నూట యాభై సంవత్సరములు గడిచినప్పుడు హదీసులు సమకూర్చబడినవి. మానవ మార్పులు చేర్పులకు అవి అతీతం కావు. ఒక రకంగా అవి వర్గముల కూర్పు, ఊహాజనితం. వాటిలో చాలా తక్కువ అనగా అరుదుగా అసలైన అనుచరుల వరకు కథనములు చేరుతాయి. ఇటువంటియే పవిత్ర ఖుర్ఆన్‌పై న్యాయనిర్ణేతగా వున్నప్పుడు ఇస్లాం ధర్మము మొత్తం భ్రమ, ఊహల రాశి అని బహిర్గతమగును. యదార్థమేమనగా ఊహ నిష్ప్రయోజనమైనది. భ్రమను మాత్రమే నమ్ముకున్న వ్యక్తి ఉన్నత స్థానము నుండి క్రింద పడినట్లు అగును. అందుకే అల్లాహ్ తఆలా ఇట్లనెను. اِنَّ الظَّنَّ لَا يُغْنِىْ مِنَ الْحَقِّ شَيْـًٔا అనగా నిజమునకు భ్రమ సత్యము ముందు ఏమియును చేయలేదు. (యూనుస్:10:37) కావున పవిత్ర ఖుర్ఆన్‌ను విడిచిపెట్టినట్లగును. ఎందుకనగా న్యాయమూర్తి గారి తీర్పులు లేనిదే అది అచరణకు అర్హత లేనిదైనది. ఇలా వీడినది, వీపుల వెనుక పారవేసినదైనది. న్యాయమూర్తి గారు అనగా హదీసులు భ్రమతో కూడిన దుమ్ము, ధూళిపట్టిన వస్త్రములను ధరించి వున్నారు. కావున అవి అబద్ధమునకు అతీతమనే నమ్మకము లేదు. ఎందుకనగా అబద్ధమునకు ఆస్కారమున్న విషయమునే భ్రమ అందురు. ఇటువంటి పిరిస్థితిలో మన చేతిలో నమ్మకమైనదిగా పవిత్ర ఖుర్ఆన్ లేదు, హదీస్ కూడ లేకుండా పోయెను. అనగా రెండింటిని

కోల్పోయాము. ఇదే తప్పిదము అనేకులను నాశనము చేసినది. ❁

ఏ సత్పథమును వ్యక్తపరచుటకు నేను ఈ వ్యాసమును వ్రాస్తున్నానో అదేమనగా ఇస్లామీయ సన్మార్గములపై స్థిరంగా వుండుటకు మూడు మూలములు వున్నవి. **(1)** పవిత్ర ఖుర్ఆన్: ఇది అల్లాహ్ తఆలా గ్రంథము. దీనిని మించి నమ్మకమైన, నిశ్చయమైన శాసనము మరొకటి మన చేతిలో లేదు. ఇది దైవ శాసనము. ఇది సందేహము, భ్రమల కల్పితములకు అతీతమైనది.

---

❁ సూచన: నేను ఈ పుస్తకమును ముగించుటకు ఇంకా రెండు, మూడు వరుసలు మిగిలి వుండగా నాకు గట్టిగా నిద్ర వచ్చెను. కావున విధి లేక కాగితమును ప్రక్కకు పెట్టి నేను నిద్రపోయాను. అప్పుడు స్వప్నములో మౌల్వీ ముహమ్మద్ హుసేన్ బటాల్వీ గారు, మౌల్వీ అబ్దుల్లాహ్ చక్డాల్వీ గారు నాకు కనిపించారు. నేను వారిద్దరిని ఉద్దేశిస్తు ఇట్లన్నాను.

خَسَفَ الْقَمَرُ وَالشَّمْسُ فِيْ رَمَضَانَ - فَبِاَيِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ

అనగా చంద్రునికి, సూర్యునికి రమజాన్‌లో గ్రహణము సంభవించెను. కావున మీరిద్దరు ! అల్లాహ్ వరమును ఎందుకు తిరస్కరిస్తున్నారు. అనంతరం స్వప్నములో నేను నా సోదరులు అబ్దుల్ కరీమ్ గారితో ఇట్లన్నాను. ఇచట వరములు అనగా నేనే. తర్వాత నేను ఒక వరండా వైపు చూడగా అందులో ఒక దీపము వెలుగుతుంది. కావున అది రాత్రి సమయమని తెలుస్తుంది. పైన తెలుపబడిన దివ్యవాణిని అదే దీపము వెలుగులో కొందరు వ్యక్తులు పవిత్ర ఖుర్ఆన్ తెరిచి కొన్ని వాక్యములను వ్రాస్తున్నారు. అనగా ఇదే రకంగా అది పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. వారిలోని ఒక వ్యక్తిని నేను గుర్తు పట్టగా వారు మియాఁ నబీ బఖ్ష్ రఫూగర్ అమృత్సర్ గారని తెలిసినది. *(సమాప్తం)*

**(2)** సున్నత్: ఇచట అహ్లెహదీస్ వర్గీయుల సూత్రములను అనుసరించక మేము మాట్లాడుతున్నాము. అనగా హదీసు వర్గీయుల మాదిరిగా మేము హదీసును సున్నత్‌ను ఒకటే అని భావించము. వాస్తవానికి హదీసు వేరే విషయము, సున్నత్ వేరే విషయము. సున్నత్ అనగా కేవలం హజ్రత్ ముహమ్మద్ సల్లం కర్మలని మేము భావిస్తాము. మొదటి నుండి అది నుండి కొనసాగుతుంది. ఆరంభము నుండి పవిత్ర ఖుర్‌ఆన్‌తో పాటే మొదలైనది. ఎల్లప్పుడు దీనికి తోడుగా నడుచును. ఇదే విషయమును మనము మరో విధంగా ఇట్లు చెప్పగలము. పవిత్ర ఖుర్‌ఆన్ అల్లాహ్ తఆలా వాఖ్యము కాగా సున్నత్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కర్మలు. ఆది నుండి కొనసాగుతున్న అల్లాహ్ తఆలా ఆచారమేమన గా అల్లాహ్ తఆలా వాఖ్యములను దైవ సందేశహరులు అలైహిముస్సలాం ప్రజల సన్మార్గము కొరకు తీసుకొస్తారు. తద్వారా వారు తమ కర్మల ద్వారా అనగా ఆచరణాత్మకంగా ఆయా వాఖ్యమును ప్రజలు స్పష్టంగా అర్థము చేసుకొనుటకు వివరిస్తారు. ఆయా వాఖ్యములను వారు స్వయంగా ఆచరిస్తు ఇతరుల ద్వారా పాటింపజేస్తారు. **(3)** సన్మార్గమునకు మూడవ మార్గము హదీసు. మా దృష్టిలో హదీసులు అనగా కథనముల రూపంలో వివిధ కథకుల ద్వారా హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనంతరం వంద, నూట యాభై సంవత్సరములు గడిచిన తర్వాత సమకూర్చబడినవి. కనుక సున్నత్ మరియు హదీసులో గల భేదమేమనగా సున్నత్ ఒక ఆచరణ పద్ధతి. అది మొదటి నుండి కొనసాగుతుంది. దానిని హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం స్వహస్తముతో ప్రారంభించారు. అందుకే అది నమ్మకములో పవిత్ర ఖుర్‌ఆన్ తర్వాత ద్వితీయ స్థానములో వున్నది. పవిత్ర

ఖుర్‌ఆన్ ప్రచారమునకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నియమించ బడినట్లే సున్నత్‌ను స్థాపించుటకు కూడ నియమించబడిరి. కావున పవిత్ర ఖుర్‌ఆన్ నమ్మశక్యమైనట్లే సున్నత్ సైతం వరుసగా ఆచిరించబడుతున్నందున నమ్మశక్యమైనదే. ఈ రెండు సేవలను హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ స్వహస్తములతో చేసి చూపారు. ఈ రెండింటిని తమ కర్తవ్యముగా భావించారు. ఉదాహరణకు నమాజ్ కొరకు ఆదేశించబడినప్పుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ దైవ వాఖ్యమును తమ కర్మతో విశదీకరించిరి. ఫజ్ర్ నమాజు కొరకు ఇన్ని రకాతులు, మగ్రిబ్‌లో ఇన్ని, ఇతర నమాజులలో ఇన్నిన్ని రకాతులని ఆచరణాత్మకంగా చూపించారు. ఇలాగే హజ్ కూడ చేసి చూపారు. తాము స్వయంగా వేలాది అనుచరుల ద్వారా ఈ ఆచరణను అనుసరింపజేసి చాలా పెద్ద స్థాయిలో ఈ ఆచరణను స్థాపించిరి. సారాంశమేమనగా ఆచరణ రూపంలో సమాజములో ఇప్పటి వరకు వరుసగా కొనసాగుతున్నట్లు కనిపిస్తున్న దాని పేరే సున్నత్. కాని హదీసును హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ సమక్షములో వ్రాయించలేదు, వాటిని సమకూర్చుటకు ఎలాంటి ఏర్పాట్లు చేయలేదు. కొన్ని హదీసులను హజ్రత్ అబూబకర్ రజియల్లాహు తఆలా అన్‌హు సమకూర్చిరి. కాని నిష్టాపరత ఆలోచనతో వీటిని నేను నేరుగా వినలేదు, వాస్తవికత అల్లాహ్ తఆలాకే తెలుసునని భావించి వారు ఆ హదీసులన్నిటిని దహనం చేసిరి. ఆ అనుచరుల రజియల్లాహు అనహుమ్ కాలము గడిచిపోయిన తర్వాత అనుచరుల అనుయాయుల శిష్యువుల దృష్టిని హదీసులను పోగు చేయవలెననే విషయము వైపు అల్లాహ్ తఆలా మళ్లించెను. హదీసులను ప్రోగు

చేసేవారిలో అధికులు మంచి నిష్టాపరులు, ధర్మమూర్తులే వుండిరనుటలో సందేహము లేదు. వారు శక్తి వంచన లేకుండా హదీసులను పరీక్షించారు. కల్పితమని వారి దృష్టికి వచ్చిన హదీసులను వారు వదిలి పెట్టారు. అనుమానాస్పదమైన కథకుని హదీసును వారు స్వీకరించ లేదు. చాలా శ్రమించారు. కాని ఇదంతా సమయము గడిచిన తర్వాత జరిగిన చర్య. కావున మొత్తం ఊహజనితమైనదే. అయినను ఆయా హదీసులన్ని అనవసరమైనవి, పనికిరానివి, నిరుపయోగమైనవి, అసత్యమైనవని అనుట ఘోరమైన అన్యాయమగును. వాటిని వ్రాయుటలో ఎంత జాగ్రత్త పాటించబడెననగా, ఎంతటి పరిశోధన, విమర్శ సూత్రము పాటించబడెననగా ఇతర మతములలో దీనికి సాటి లేనే లేదు. యూదులలో కూడ హదీసులున్నవి. హజ్రత్ మసీహ్‌కి పోటీగా కూడ హదీసులను పాటిస్తారనబడే ఆ యూదుల వర్గమే వుండెను. కాని ఇస్లామీయ హదీసు నిపుణుల వలె యూదుల హదీసు నిపుణులు హదీసులను ప్రోగు చేసినట్లు ఎక్కడ నిరూపించలేదు. హదీసులు ప్రోగు కానంత వరకు ప్రజలకు నమాజుల రకాతులు తెలియవు, హజ్ చేసే పద్ధతి తెలియదని అనుట సమంజసము కాదు. ఎందుకనగా వరుసగా ఆచరణ సున్నత్ ద్వారా వారిలో ఏర్పడెను, ఇస్లాం నియమ నిబంధనలు వారికి నేర్పబడెను. కావున చాలా కాలము తర్వాత ప్రోగు చేయబడిన ఈ హదీసులు లేకున్నను ఇస్లాంకు ఎలాంటి అభ్యంతరము లేకుండెను. ఎందుకనగా పవిత్ర ఖుర్ఆన్, వరుసగా వస్తున్న ఆచరణ ఆయా అవసరములను పూర్తి చేసెను. కాని హదీసులు ఈ కాంతిని పెంచెను. తద్వారా ఇస్లాం సంపూర్ణముగా ప్రకాశిస్తున్నది. పవిత్ర ఖుర్ఆన్, సున్నత్ కొరకు హదీసులు సాక్ష్యముగా నిలిచినవి. తర్వాత ఏర్పడిన అనేక వర్గముల

లో స్వచ్ఛమైన వర్గములకు ఈ సరియైన హదీసుల ద్వారా అమితమైన ప్రయోజనము కలిగినది. కావున సరియైన విశ్వాసమేమనగా అహ్లె హదీసుల వలె హదీసులకు పవిత్ర ఖుర్ఆన్‌పై ప్రాధాన్యతనివ్వవలెనని, వాటి కథనములు పవిత్ర ఖుర్ఆన్ బోధనలకు విరుద్ధముగా వున్నచో ఆయా కథనములకు పవిత్ర ఖుర్ఆన్‌పై ప్రాధాన్యతనిచ్చి, ఖుర్ఆన్‌ను విడిచిపెట్టాలని నమ్మకూడదు. మౌల్వీ అబ్దుల్లాహ్ చక్డాల్వీ మాదిరిగా హదీసులను కేవలం అనవసరమైనవి, అసత్యమైనవని కూడ భావించరాదు. ఖుర్ఆన్, సున్నత్‌ను హదీసుల కొరకు కొలమానముగా భావించవలెను. పవిత్ర ఖుర్ఆన్, సున్నత్‌కు వ్యతిరేకము కాని హదీసును తలవంచి స్వీకరింవలెను. ఇదే సత్పథము. దీనికి కట్టుబడి వుండే వారికి శుభాకాంక్షలు. ఈ సూత్రమును పాటించకుండా హదీసులను తిరసృతులు అతి దురదృష్టవంతులు, అవివేకులు. ❋

❋ సూచన: నేడు రాత్రి నాకు స్వప్నములో ఇట్లు చూపబడెను. ఒక మంచి వృక్షము తియ్యని, అందమైన ఫలములతో నిండి వున్నది. ఒక వర్గము అనవసరంగా, బలవంతంగా వేర్లు లేని, పైపైన వున్నటువంటి ఒక మొక్కను దానిపై ఎక్కించదలచిరి. ఆ మొక్క అల్ఫాల్ఫా పశుగ్రాసం (Cuscuta epithymum) మాదిరిగా వున్నది. ఆ మొక్క ఆ వృక్షముపై ఎక్కుతున్న కొద్ది దాని ఫలములకు నష్టము కలిగిస్తున్నది. తద్వారా ఈ అందమైన వృక్షము చెడిపోతూ అందవిహీనంగా మారుతుంది. ఎటువంటి ఫలములు ఆ వృక్షము నుండి ఆశించబడెనో అవి వృథా అయ్యే గట్టి అనుమానము ఏర్పడడమే కాక కొన్ని వృథా అయిపోయినవి. అప్పుడు ఈ విషయమును చూచి నాకు తీవ్ర ఆందోళన కలిగెను. నాకు జాలి కలిగి ఒక పుణ్యాత్ముడు, పవిత్ర మానవుని రూపంలో నిలబడి

ఏదేని హదీసు పవిత్ర ఖుర్ఆన్, సున్నత్‌కు విరుద్ధముగా, వ్యతిరేకంగా లేనిచో అది ఎంతటి తక్కువ స్థాయి హదీసు అయినను దానిని ఆచరించుట, మానవుడు సిద్ధము చేసిన ఫిఖహ్ (తీర్పుల) పై దానికి ప్రాధాన్యత ఇచ్చుట మన జమాఅత్ కర్తవ్యము కావలెను. హదీసులో ఏదేని సమస్యకు పరిష్కారము లభించనిచో, ఇంకా సున్నత్, పవిత్ర ఖుర్ఆన్‌లో సైతం లభించనిచో హన్ఫీ ఫిఖహ్‌ను ఆచరించవలెను. ఎందుకనగా ఆ వర్గము అధికంగా దైవ అభీష్టము ప్రకారము గలదు. ప్రస్తుత మార్పుల వలన హన్ఫీ ఫిఖహ్ ఏదేని సరియైన తీర్పు ఇవ్వలేని పరిస్థితిలో ఈ సంస్థ విద్యావంతులు తమకు అల్లాహ్ తఆలా ప్రసాదించిన తెలివితేటలను ఉపయోగించి ముందడుగు వేయవలెను. కాని మౌల్వీ అబ్దుల్లాహ్ చక్డాల్వీ మాదిరిగా అనవసరంగా హదీసులను తిరస్కరించకూడదని జాగ్రత్త పడవలెను. పవిత్ర ఖుర్ఆన్, సున్నత్‌కు విరుద్ధముగా ఏదేని హదీసును పొందినచో ఆ హదీసును నిశ్చయముగా విడిచి పెట్టండి. మన జమాఅత్ అబ్దుల్లాహ్ కంటే ఎక్కువగా అహ్లెహదీసుకు సమీపములో వున్నది. అబ్దుల్లాహ్ చక్డాల్వీ పనికిమాలిన

---

వున్న వ్యక్తిని ఇది ఏ చెట్టు, ఇది ఎటువంటి మొక్క అని నేను ప్రశ్నించాను. ఈ పెద్ద వృక్షము దైవ శాసనమైన పవిత్ర ఖుర్ఆన్. ఈ మొక్క పవిత్ర ఖుర్ఆన్‌కు వ్యతిరేకమైన, విరుద్ధ హదీసులు, వచనములు మొదలగునవని అతడు బదులిచ్చెను. వీటి ఆధిక్యత ఆ వృక్షమును అణచివేస్తున్నది, దానికి నష్టము కలిగిస్తున్నది. అప్పుడు నాకు మెలకువ వచ్చెను. నేను నిద్ర లేవగానే రాత్రి పూట ఈ వ్యాసమును వ్రాస్తున్నాను. ఇక దీనిని ముగిస్తున్నాను. నేడు శనివారము, రాత్రి 12 గం॥ల 40 నిమిషముల సమయము అవుతుంది. సకల సంకీర్తనములకు అర్హుడు అల్లాహ్‌యే. *(సమాప్తం)*

అభిప్రాయాలతో మనకు ఎలాంటి సంబంధము లేదు. హదీసుల గురించి అబ్దుల్లాహ్ చక్డాల్వీ కలిగి వున్నటువంటి విశ్వాసములను మన జమాఅత్‌లోని ప్రతి ఒక్కరు విసిగివేసారి హృదయపూర్వకంగా ద్వేషించవలెను. ఇటువంటి వ్యక్తుల సహవాసమును సాధ్యమైనంత వరకు ద్వేషించండి. ఎందుకనగా ఇతర వ్యతిరేకుల కంటే ఎక్కువగా ఈ వర్గము సన్మార్గము నూండి దూరమైనది. ❁ ఇలాగే వారు మౌల్వీ ముహమ్మద్ హుసేన్ వర్గము వలె హదీసు గురించి గరిష్టానికి పాల్పడకుండా, అబ్దుల్లాహ్ మాదిరిగా కనిష్టానికి కూడ పాల్పడక ఈ విషయములో సమోన్నత మార్గమును తమ కొరకు నిర్ణయించు కోవలెను. అనగా పూర్తిగా విడిచిపెట్టిన, వీపు వెనుక విసిరివేసిన దాని వలె పవిత్ర ఖుర్ఆన్ అగు విధముగా దీసులను తమ కొరకు సర్వమని భావించరాదు. ఇదే విధంగా ప్రవక్త హదీసులు మొత్తానికే వృథా అయ్యే రీతిలో హదీసులను ఖండించుట, అనవసరమైనవి అని నిర్ణయించకూడదు. ఇలాగే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖత్మె నబువ్వత్‌ను నిరాకరించకూడదు. అలాగే ఈ సమాజము కొరకు దైవ సంభాషణలు, దివ్యవాణీల ద్వారము

---

❁ అదే రోజు రాత్రి ఒక దైవవాణి మూడు గంటల 2 నిమిషలకు ఇట్లు అందినది.

مَنْ اَعْرَضَ عَنْ ذِكْرِىْ نَبْتَلِيْهِ بِذُرِّيَةٍ فَاسِقَةٍ مُلْحِدَةٍ يَمِيْلُوْنَ اِلَى الدُّنْيَا وَلَا يَعْبُدُوْنَنِىْ شَيْئًا

అనగా పవిత్ర ఖుర్ఆన్ నుండి దూరము పోయిన వ్యక్తిని మేము దౌర్భాగ్య సంతానముతో జోడింతుము. తద్వారా వారు నాస్తిక జీవితము గడుపుదురు. వారు ప్రాపంచికము వైపు మ్రొగ్గుదురు. నన్ను ఆరాధించు భాగ్యము వారికి లభించదు. అనగా ఇటువంటి సంతానము అంతము వుభము కాదు. పశ్చాత్తాపము, నిష్టాపరత అవకాశము వారికి లభించదు. *(సమాప్తం)*

పూర్తిగా మూసి వేయబడే విధంగా ఖత్మె నబువ్వత్ అర్థమని భావించకూడదు. అంతిమ గ్రంథము, చివరి శాసనము పవిత్ర ఖుర్ఆన్ అని, దీని తర్వాత ప్రళయ దినము వరకు శాసనముతో కూడిన ప్రవక్త గాని లేదా హ॥జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత అనుసరించనిదే ప్రవక్త అవతరించలేదని మా విశ్వాసము. నిశ్చయముగా ప్రళయ దినము వరకు ఈ ద్వారము మూసివేయబడినది. ప్రవక్త సల్లం అడుగుజాడలలో నడిచేవారి కొరకు ప్రళయ దినము వరకు దైవవాణి వరముల ద్వారములు తెరిచే వున్నవి. అనుసరణకు ఫలితమైన దైవవాణి ఎన్నడు నిలిపి వేయబడదు. కాని శాసనముతో కూడిన ప్రవక్తుత్వము లేదా స్వతంత్ర ప్రవక్తుత్వము నిలిపి వేయబడినది.

ولا سبیل الیها الٰی یوم القیمۃ ومن قال انی لست من امۃ محمد صلی اللّٰہ علیہ وسلم وادعی انہ نبی صاحب الشریعۃ او من دون الشریعۃ ولیس من الامّۃ فمثلہ کمثل رجل غمرہ السیلُ المنھمر فالقاہ وراءہ ولم یغادر حتّی مات۔

దీని వివరములు ఇట్లు గలవు. హ॥జత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా అని వాగ్దానము చేసిన చోటనే సంపూర్ణ అనుసరణ పొందిన వారు, దైవవాణి, దివ్యవాణి ప్రసాదించబడిన వారికి వారు సల్లం తమ ఆధ్యాత్మికత వలన తండ్రిగా వుందురని సూచించబడెను. ఇదే విషయమును అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు ప్రస్తావించెను.

مَا كَانَ مُحَمَّدٌ اَبَآ اَحَدٍ مِّنْ رِّجَالِكُمْ وَلٰكِنْ رَّسُوْلَ اللّٰهِ وَخَاتَمَ النَّبِيّٖنَ

అనగా ముహమ్మద్ మీలోనుండి ఏ పురుషునికి తండ్రిగా లేకుండిరి, లేరు, వుండరు. కాని అల్లాహ్ ప్రవక్త. దీని కంటే అధికముగా ప్రవక్తల ముద్ర అనగా ధృవీకరణ. (అల్ అహ్‌జాబ్-33:41)

లాకిన్ పదము అరబి భాషలో ఇస్తిద్‌రాక్ కొరకు వాడబుతుంది. అనగా గత వాక్యములోని విషయమును తిరస్కరించుటకు వస్తుంది. కావున ఈ సూక్తిలోని మొదటి భాగములో ఏ విషయము నిరాకరించబడెనో అనగా హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యక్తిత్వము గురించి వారు శారీరకంగా ఒక పురుషునికి తండ్రి కారనే విషయము నిరాకరించబడెను. కనుక లాకిన్ అనే పదముతో నిరాకరించబడిన విషయమును సానుకూలంగా మారుస్తు హ(జ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రవక్తల ముద్రగా నిర్ణయించబడెను. దీని భావమేమనగా వారి తర్వాత ప్రవక్తుత్వ శుభములు నేరుగా ఎవరు పొందలేరు. ఇప్పుడు ప్రవక్త సల్లం అనుసరణ ముద్ర పడిన తన కర్మల వలన మాత్రమే ఎవరైనా ప్రవక్తుత్వ విశిష్టతను పొందగలరు. ఈ విధంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అతడు కుమారునిగా, వారసునిగా నిలుచును. సారాంశమేమనగా اِنَّ شَانِئَكَ هُوَ الْاَبْتَرُ అనగా నీ వ్యతిరేకియే మగ సంతానము లేని వారిగా నిరూపింప బడునని నమ్ముము. (అల్ కౌసర్-108 :4) సూక్తిలో చేయబడిన విమర్శకు సమాధానమిచ్చుటకు ఈ సూక్తిలో ఒక రకంగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తండ్రి కారని తెలుపబడగా మరో రకంగా తండ్రి అని నిర్ధారించబడెను. ఈ సూక్తి ఉద్దేశమే మనగా శాసనరహితమైన ప్రవక్తుత్వమైనను భవిష్యత్తులో ఏ వ్యక్తి నేరుగా ప్రవక్తుత్వ స్థానము పొందలేడు. కాని ముహమ్మదీయ ప్రవక్తుత్వముతో లబ్ది పొంది, ప్రయోజనము కలిగి ప్రవక్తుత్వము పొందవచ్చును. అనగా ఇటువంటి పరిపూర్ణ వ్యక్తి ఒక వైపు సమాజములో పుట్టినవాడై వుండవలెను మరో వైపు ముహమ్మదీయ ప్రవక్తుత్వ విశిష్టతలను కూడ తమలో కల్పించుకొనవలెను. ఈ

తరహాలో కూడ సమాజములోని శ్రమించే వ్యక్తులకు నిరాశ కలిగించినచో నవూజుబిల్లాహ్ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రెండు రకాలుగా సంతానరహితులుగా నిలుస్తారు. అనగా శారీరకంగా వారికి ఏ కుమారుడు లేడు ఆధ్యాత్మికంగా సైతం వారికి ఏ కుమారుడు వుండడు. ఫలితముగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సంతానరహితుడని విమర్శించిన విమర్శకుని మాట నిజమగును.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత స్వతంత్ర ప్రవక్తుత్వము అనగా నేరుగా లభించే ప్రవక్తుత్వ ❁ ద్వారము ప్రళయ దినము వరకు మూసి వేయబడినదని, ఎవరైనా ఈ

---

❁ మీలో 30 మంది దజ్జాళ్లు వస్తారని, వారిలోని ప్రతి ఒక్కడు ప్రవక్తుత్వ ప్రకటన చేయునని మా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మాకు శుభవార్త అందించిరని కొందరు అవగాహన లేని ముల్లాలు నన్ను ఉద్దేశించి విమర్శిస్తారు. దీనికి సమాధానమేమనగా ఓ అమాయకులారా! దౌర్భాగ్యులారా! మీ అదృష్టములో 30 మంది దజ్జాళ్లు మాత్రమే వ్రాయబడిరా. 14వ శతాబ్దములోని ఐదవ భాగము కూడ గడిచి పోయినది. ఖిలాఫత్ చంద్రుడు తమ పరిపూర్ణతలో 14 సంఖ్యను పూర్తి చేసుకున్నాడు. ఈ విషయమునే وَالْقَمَرَ قَدَّرْنٰهُ مَنَازِلَ (యాసీన్-36:40) సూక్తి సూచిస్తుంది. ప్రపంచము అంతము కాబోతున్నది. కాని మీ దజ్జాళ్లు మాత్రం ముగియడం లేదు. మీరు మరణించేంత వరకు మీకు తోడుగా వుంటారు కావచ్చును. ఓ అమాయకులారా! షైతాన్ అనబడే దజ్జాల్ మీ లోనే వున్నాడు. అందుకే మీరు సమయమును గుర్తించడం లేదు. ఆకాశ సంకేతములను చూడడం లేదు. కాని

సమాజములో పుట్టనిదే, హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసత్వము వహించనిదే ఎవరైనా ఏ రకంగాను మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత అవతరించరని నిర్ధారణ అయ్యెను. ఇటువంటి పరిస్థితిలో హజ్రత్ ఈసా అలైహిస్సలాంను ఆకాశము నుండి దింపుట, పైగా వారిని ఈ సమాజపు వ్యక్తిగా నిర్ణయించుట, వారి ప్రవక్తుత్వమును ముహమ్మదీయ ప్రవక్తుత్వము తో లబ్ది పొందిన, ప్రయోజనము కలిగినదని నిర్ధారించుట ఎంతటి కల్పితము, నటన. గతములోనే ప్రవక్తగా అవతరించిన వ్యక్తి గురించి అతని ప్రవక్తుత్వము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ దీపముతో లబ్ది పొందినదని అనుట ఎలా సమంజసమగును. అతని ప్రవక్తుత్వము ముహమ్మదీయ ప్రవక్తుత్వ దీపముతో లబ్ది పొందనిచో వారు ఈ సమాజవు వ్యక్తి అని ఏ రకంగా అనబడుదురు. అనుసరించిన ప్రవక్త నుండి ప్రతి ప్రత్యేకత పొందని వరకు సమాజము అనే విషయము ఏ వ్యక్తికి సరి తూగదు. ఇంత గొప్ప ప్రవక్త అనబడిన వ్యక్తి మరొకరి సమాజపు వ్యక్తి ఎలా అగును. అతడు స్వతంత్ర ప్రవక్త అగును. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తర్వాత అవతరించే అవకాశము అతనికి లేనే లేదు. పై సూక్తి అనుసారము అతనికి లభించిన స్వతంత్ర ప్రవక్తుత్వము అతని నుండి లాక్కొని మహా ప్రవక్త విధేయత వలన అతనికి క్రొత్త ప్రవక్తుత్వము లభించునని అన్నచో అలాంటప్పుడు

---

మీపై విచారము ఎలా! నా లాగే మూసా తర్వాత 14వ శతాబ్దములో అవతరించిన వారిని కూడ దుష్ట యూదులు దజ్జాల్ అని నామకరణం చేసి వుండిరి. మనసులు ఒకే రకంగా వున్నవి. ఓ అల్లాహ్ కరుణించుము. *(సమాప్తం)*

ఉత్తమ సమాజము అని పేరు పొందిన వ్యక్తి మహా ప్రవక్త సల్లం ప్రవక్తుత్వ విధేయత వలన ఈ స్థాయిని పొందుటకు అధిక అర్హుడగును. హజ్రత్ ఈసా అలైహిస్సలాంను ఆకాశము నుండి దింప వలసిన అవసరము లేనే లేదు. ఎందుకనగా ఈ సమాజపు వ్యక్తికి ముహమ్మదీయ ప్రవక్తుత్వ విశిష్టతలు లభించు ఆస్కారముండగా మరొకరిని ఆకాశము నుండి దింపుట అర్హుని హక్కును హరించుటయే అగును. ఈ సమాజపు వ్యక్తికి ప్రయోజనము కలుగకుండా ఏ విషయము ఆటంకము కలిగిస్తుంది! ఎందుకనగా ఇటువంటి పరిస్థితిలో ముహమ్మదీయ శుభము ఆదర్శమనుటలో ఎవరికి అనుమానము కలుగదు. ఒక ప్రవక్తను ప్రవక్తగా చేయుటలో అర్థమేముంది. ఉదా॥ ఒక వ్యక్తి బంగారము చేస్తానని ప్రకటించిన తర్వాత ఒక మట్టి ముద్దను విసిరి ఇది బంగారమైనదని చూపించినచో అతడు బంగారము చేయుటలో గొప్ప నిపుణుడని నిరూపితమగును. కావున ఈ సమాజపు వ్యక్తిని తమ విధేయత శుభముతో ప్రవక్తగా చేసినచో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభముల గొప్పతనము బహిర్గతమగును. లేనిచో గతములోనే ప్రవక్తగా వున్నటువంటి వ్యక్తిని మొదట సమాజపు వ్యక్తిగా నిర్ణయించి, అనంతరం అతడు ఈ సమాజపు వ్యక్తి అయినందున అతనికి ప్రవక్తుత్వ స్థానము లభించినదని వాదించుట ఎంతటి అసఫలము, దుర్మార్గమగును. ఈ రెండు విషయములు విరుద్ధమని అనుటయే యదార్థము. ఎందుకనగా హజ్రత్ మసీహ్ ప్రవక్తుత్వ వాస్తవికత ఏమనగా అది వారికి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అనుసరించకుండానే నేరుగా లభించినది. హదీసు امامکم منکم అనగా అతడు మీలో నుండి అగును దాని ప్రకారము ప్రతి ఒక్క విశిష్టత వారికి

ముహమ్మదీయ ప్రవక్తుత్వము నుండే లభించినదని దీని అర్థమగును. వారి ప్రవక్తుత్వ విశిష్టత ముహమ్మదీయ ప్రవక్తుత్వ దీపముతో ప్రయోజనము పొందలేదని మేము ఇంతకు ముందు ఇప్పుడే నిరూపించాము. ఇవే రెండు విషయములు విరుద్ధమైనవి. హజ్రత్ ఈసా సమాజపు వ్యక్తి అనబడుదురు కాని ముహమ్మదీయ ప్రవక్తుత్వముతో వారికి ఎలాంటి లబ్ది కలుగదని మీరు చెప్పినచో ఈ సమాజపు వ్యక్తిగా మారే అవకాశము కూడ వారికి లేదు. ఎందుకనగా తన విశిష్టత మొత్తం అనుసరణ ద్వార పొందినప్పుడే అతడు సమాజపు వ్యక్తి అనబడునని కూడ మేము ఇప్పుడిప్పుడే ప్రస్తావించాము. దీనిని పవిత్ర ఖుర్ఆన్ పదే పదే నొక్కి చెప్పినది. విధేయతకు అర్హుడైన తన ప్రవక్త ద్వారా లబ్ది పొందుటకు ఒక సమాజపు వ్యక్తి కొరకు ద్వారము తెరిచి వున్నదని స్పష్టమైనందున నటిస్తు మరో మార్గమును అనుసరించుట, రెండు పరస్పరం విరుద్ధమైన విషయములను కలుపుట ఎంతటి అవివేకమగును. అనుసరణ ద్వారా ఎలాంటి ప్రత్యేకత పొందని వ్యక్తి సమాజపు వ్యక్తి ఎలా అనబడును. దైవవాణి పొందు ప్రకటనకు దైవవాణి తమ మాతృ భాషలో అగును, అరబ్బిలో కాదని విమర్శించే కొందరు అమాయకుల విమర్శ కూడ అర్థరహితమని ఇచట రుజువగును. ఎందుకనగా ముహమ్మదీయ ప్రవక్తుత్వ దీపముతో లబ్ది పొందక నేరుగా ప్రవక్తుత్వము పొందినట్లు ప్రకటించిన వ్యక్తికి తమ మాతృ భాష అనివార్యము. కాని ఎవరైతే ముహమ్మదీయ ప్రవక్తుత్వముతో ప్రవక్తుత్వ కాంతులు ఒక సమాజపు వ్యక్తి అయినందుకు పొందునో అతడు తనకు ఆదర్శమూర్తి అయిన ప్రవక్త భాషలో దైవవాణి పొందును. తద్వారా విధేయుడు మరియు విధేయతార్హునిలో ఒక పోలిక ఏర్పడి వారి పరస్పర సంబంధమును నిరూపించును.

విచారమేమనగా వీరు అనేక రకాలుగా హజ్రత్ ఈసా (అ)పై దౌర్జన్యము చేస్తున్నారు. **ఒకటి:** శాపమునకు గురైనారనే విషయమును పరిష్కరించక ముందే వారి శరీరమును ఆకాశానికి ఎక్కిస్తారు. తద్వారా యూదుల అసలు విమర్శ అలాగే వారిపై వుంటుంది. **రెండవది:** పవిత్ర ఖుర్ఆన్‌లో వారి మరణము గురించి ఎక్కడ ప్రస్తావన లేదు. ఇలా వారు దేవుడగుటకు ఒక మార్గము సూచిస్తున్నారు. **మూడవది:** అసఫలమైన స్థితిలో వారిని ఆకాశానికి పంపుతారు. 12 మంది శిష్యులు కూడ భూమిపై లేనప్పుడు, ప్రచార బాధ్యత అసంపూర్ణంగా వున్నప్పుడు వారిని ఆకాశానికి పంపించుట వారి కొరకు ఒక నరకమగును. ఎందుకనగా వారి ఆత్మ సంపూర్ణ ప్రచారమును కోరుకుంటున్నను వారి కోరికకు విరుద్ధంగా వారిని ఆకాశముపై కూర్చోబెడుతున్నారు. నా పని పూర్తి కాక ముందే నేను సజీవంగా ఆకాశానికి లేపబడినను, ఏడవ ఆకాశానికి చేర్చబడినను నాకు ఇందులో సంతోషము కలుగదని నేను నా గురించి మాత్రం చెప్పగలను. నా పని అసంపూర్తిగా వున్నప్పుడు నాకు సంతోషము ఎలా కలుగును. ఇలాగే వారికి కూడ ఆకాశమునకు పోవుటలో ఎలాంటి ఆనందము లేదు. వాస్తవమేమనగా వారు రహస్యముగా వలస పోయారు. అమాయకులు ఆకాశముపైకి వెళ్లారని భావించారు. అల్లాహ్ సన్మార్గము ప్రసాదించుగాక!

ఇట్లు

ప్రకటనకర్త

మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ

1902 నవంబర్ 27